TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 40 శనివారం, మార్చి 07, 2026, పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## కర్ణుడిలా నేనూ మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల

# వెంట నిలబడ్డాను

**హైదరాబాద్, మార్చి 06:** చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగలవైపు న్యాయం ఉందన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేథ?క్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు. ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంతమాత్రంగానే ఉందని తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.



## ఆ సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డికి

# కిషన్‌రెడ్డి లేఖ



**హైదరాబాద్, మార్చి 6 :** అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం.. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో చీఎ163 (గతంలో చీఎ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఫ్లై ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. భూసేకరణ పూర్తి కాలేదు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ఫ్లై ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఈ ఫ్లై ఓవర్ 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

## తెలంగాణ నూతన గవర్నర్

# శివ్‌ప్రతాప్ శుక్లా

**హైదరాబాద్:** తెలంగాణ కొత్త గవర్నర్‌గా శివ్‌ప్రతాప్ శుక్లా నియమితులయ్యారు. ప్ర స్తుతం ఆయన హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. తెల ంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా 9 రాష్ట్రాలకు నూతన గవ ర్నర్లను నియమించింది. పశ్చిమబెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ ఆక స్మిక రాజీనామా ప్రతిస్పందనగా ఈ మార్పులు చేప ట్టారు. ఇందులో భాగ ంగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మహారాష్ట్రకు బదిలీ చేసి, ఈ స్థానంలో హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాను నియమిం చింది. ఐదుగురు గవర్నర్ల మార్పు : 2024 జులై 31న తెలంగాణ గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ ఇప్పుడు మహారాష్ట్రకు మారారు. ఇప్పుడు నియమించిన 9 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లలో ఐదుగురిని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేసింది. మరొకరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. ముగ్గురిని కొత్తగా నియమించింది. మైనార్టీ వర్గానికి చెందిన బిహార్ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ పదవీకాలం ముగియడంతో ఈ స్థానాన్ని సయ్యద్ అటా హస్నైన్‌తో భర్తీ చేశారు. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రిగా పని చేసిన శివ్‌ప్రతాప్ :1952 ఏప్రిల్ 1న ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా రుద్రాపుర్ గ్రామంలో శుక్లా జన్మించారు. ఇది వరకు ఈయన మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పని చేశారు. రుద్రాపుర్‌లో పాఠశాల విద్య, గోరఖ్‌పూర్‌లో కాలేజీ విద్య పూర్తి చేశారు. న్యాయశాస్త్రంలో డిగ్రీ పట్టా పొందారు. బీజేపీ విద్యార్థి విభాగం - ఏబీవీపీ సంస్థాగత కార్యదర్శిగా పనిచేశారు. ఈ తర్వాత 1983లో బీజేపీలో చేరారు. 1989లో తొలిసారి గోరఖ్‌పూర్ నగర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనతాపార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1991లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై యూపీలో మొదటిసారి కల్యాణ్‌సింగ్ నేతృత్వంలో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వంలో విద్యాశాఖ సహాయమంత్రిగా స్వతంత్ర హోదాలో పని చేశారు.



## లొంగిపోవడం తప్ప


### ఇరాన్‌కు మరో మార్గం లేదు



**అమెరికా :** ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా దళాల యు ద్ధం ఏడో రోజుకు చేరింది. తమ దేశంపైకి వస్తున్న మిసైళ్లు, రాకెట్లు, బాంబులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఇరాన్, ఏమాత్రం తగ్గ కుండా దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తున్న ఇరాన్, అజర్‌బైజాన్, ఒమన్‌పైనా విరుచు కుపడింది. అటు ఇరాన్ నాయకత్వాన్ని లొంగిపోవాలని ఇజ్రాయెల్-అమెరికా హెచ్చరించినా వినకపోవడంతో పరిస్థితి మరింత దార ణంగా మారింది. ఈ క్రమంలోనే ఇరాన్‌పై దాడులను తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్-×ణఖీ ప్రకటించింది. ఆపరేషన్ రోరింగ్ లయన్ పేరుతో గత 100 గంటల్లో ఇరాన్‌లోని 750కి పైగా ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించినట్టు తెలిపింది. ఇరాన్‌లోని ప్రస్తుత నాయకత్వాన్ని, సైనిక సామర్థ్యాలను మరింతగాదెబ్బతీయడమే లక్ష్యమని చెప్పింది.

## భారత వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచంతో

# పోటీ పడాలి



**న్యూ ఢిల్లీ :** వ్యవసాయ రంగాన్ని ఎగుమతుల ఆధారితంగా, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యవసాయ రంగం నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన మూడో వెబినార్‌లో 'వ్యవహాయం, గ్రామీణ పరివర్తన' అనే అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణా లను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని ప్రధాని మోదీ అధికారులకు సూచించారు. పంటల వైవిధ్యీకరణపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయ రంగంపై దృష్టి పెట్టేలా రాష్ట్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాని తెలిపారు."వ్యవసాయం సుదీర్ఘకాలం నుంచి దేశాభివృద్ధికి వ్యూహాత్మక స్తంభంగా ఉంది. ఆ ఆలోచనతోనే మా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిరంతరం బలోపేతం చేసింది. దాదాపు 10కోట్ల మంది రైతులు 4 లక్షల కోట్లకుపైగా పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా లబ్ధి పొందారు. ఎంఎస్పీ సంస్కరణల వల్ల రైతులకు ఒకటన్నర రెట్ల ఆదాయం లభిస్తోంది. సంస్థాగత క్రెడిట్ కవరేజీ 75శాతానికి పెరిగింది. పీఎం పసల్ యోజన ద్వారా 2లక్షల కోట్ల మేర బీమా చెల్లింపులు జరిగాయి. అనేక ప్రయత్నాల వల్ల రైతుల చాలావరకు నష్టాలు తగ్గాయి. వారికి ఆర్థిక భద్రత లభించింది. ఫలితంగా వ్యవసాయ రంగం ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది."

## 13ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్‌పై


# సీఎం కీలక ప్రకటన




**అమరావతి, మార్చి 6:** రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. పల్లెల్లో కొత్త వెలుగులు. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బడ్జెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్

# ఎన్నికపై హైకోర్టు కీలక నిర్ణయం




**మంచిర్యాల, మార్చి 06:** క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక మూడు వారాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు పై విధంగా ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో పలు రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక అర్ధంతరంగా నిలిచిపోయింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఇటీవల బెయిల్ మంజూరు అయింది. అనంతరం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కేతనపల్లిలోని తన నివాసంలో బాల్క సుమన్ విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తనను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పోలీసులపై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ నిర్వహించారు. ఫిబ్రవరి 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ పదవుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాగే క్యాతనపల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక వేళ.. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఆగిపోయింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది.

## పాలన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు ప్రజా పాలన

# ప్రగతి ప్రణాళికల



**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహంవ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిండని ఆరోపించారు. రెండున్నరేండ్ల పాలన తర్వాత ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయా? అంటూ నిలదీశారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలన వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాంలు, ప్రజల ఛీత్కారాల నుంచి దృష్టి మరల్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో డైవర్షన్ ప్లాన్ అని విమర్శించారు. ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల సంగతేమిటి ? గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని పేర్కొన్నారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ పైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా? కోతల సమయం వచ్చినా ఈ సీజన్ ఇప్పటి వరకు రైతు భరోసా దిక్కు లేదు.

# జ్యోతి విద్యాలయ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- - వివిధ వేషాధారణలతో అలరించిన టీచర్లు**







**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చ్ 6**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయలో వేడుకలు ఘనంగా నిర్వహించారు వివిధ వేషాధారణలతో టీచర్లు అలరించారు. మహిళలు . పోషించే పాత్రలు, వారు నిర్వహించే పదవులు అయిన లాయర్, డాక్టర్, పోలీస్ టీచర్, డ్యాన్సర్, వ్యాపారం రంగం, పొలిటీషియన్, పోరాట యోధురాలు, వీర వనితలు, స్పోర్ట్స్ టీచర్లు వంటి వేషధారణల్లో అలరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండడం గర్వించదగ్గ విషయమని కరస్పాండెంట్ అంబ్రోస్ బెక్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి లు తెలిపారు. మహిళలు ఎక్కడ పూజింప బడతారో అక్కడ దేవతలుంటారని తెలిపారు. మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని అనేక సందర్భాల్లో నిరూపించారని పేర్కొన్నారు. కుటుంబ భారంతో పాటు విద్యా, ఉపాధి రంగాలను కూడా చక్కగా నిర్వహిస్తారని వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

## పాల్వంచలో 99 రోజుల ప్రగతి కార్యక్రమం, నటరాజ్ సెంటర్‌లో 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**





38 వ డివిజన్ సమస్యల ను పరిష్కరించడంలో ముందుంటా.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి కార్యక్రమంలో భాగంగా 6మార్చి2026 పాల్వంచ లోని నటరాజ్ సెంటర్ వద్ద 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని,చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయ కూడ దని, మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటోలలో వేయాలని కార్పొరేటర్ బత్తుల మధు చంద్ సూచి ంచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,జవాన్లు మరియు ఆవుల జాన్సన్ రెడ్డి, సంకినేని సోమేశ్వరరావు,తుంగపాటి లక్ష్మీనారాయణ,చప్పిడి ప్రభాకర్,కిషోర్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆంగోత్ శారద రవి నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ రాజు నాయక్, రాజేందర్.







**హనుమకొండ జిల్లా 7 న్యూస్** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో నూతన గృహప్రవేశం జరుపుకుంటున్న ఆంగోత్ శారద రవి దంపతులను కార్పొరేటర్ రవి నాయక్, లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, బిక్షపతి, బోడ బాలమణి రాజేందర్, ఆంగోత్ అరుణ దేవేందర్, సాలి భీమా, పులి రాజు, భూక్య సునీత మోహన్ నాయక్, నవ్య మోహన్, మంజుల జీవన్, ఝాన్సీ, స్వర్ణ, రాజేశ్వరి,కళ్యాణ్, వెంకటేష్, గీత కిరణ్, ఝాన్సీ, సరిత, సంగీత, ఆంగోత్ వీరన్న, ఆంగోత్ కవిత మహబూబ్, మౌనిక వెంకట్రావు, వీరమ్మ ఈరియా , రాజు, శ్రీకాంత్,బంధుమిత్రులు అందరూ నూతన గృహప్రవేశానికి పాల్గొని శారద రవి నీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## భూక్య మౌనిక మురళి పుణ్య దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ వనిత రవి నాథ్ మానస రవి





**హనుమకొండ జిల్లా** గుండ్ల సింగారం విలేజ్ లో పెళ్లి రోజు జరుపుకుంటున్న భూక్య మౌనిక మురళి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, పోరిక వనిత రవినాథ్, లక్ష్మీ బాయి, ధరణి, ధన్ రాజ్ నాథ్, మానస రవి, కళ్యాణ్, జీవన శ్రీ, చైతన్య రాథోడ్, అర్జున్ రాథోడ్, మొదలైన వారు పాల్గొని మౌనిక మురళి దంపతులను పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# మద్యం మత్తులో బైక్ సవారీ దమ్మాయిగూడ వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**- కుషాయిగూడ కోర్టు సంచలన తీర్పు**
**- డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ పర్లపెల్లి ఉదయ్ రాజ్**
**- వివరాలు వెల్లడించిన జవహర్ నగర్ ట్రాఫిక్ సీఐ శివ శంకర్**







**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్, మార్చి 6:** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న వారిపై న్యాయస్థానం కఠినంగా వ్యవహరించింది. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒక వ్యక్తికి కుషాయిగూడ కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది.కేసు వివరాలిలా ఉన్నాయి..జవహర్ నగర్ ట్రాఫిక్ సీఐ శివ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 21వ తేదీ రాత్రి మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీ సులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దమ్మాయిగూడకు చెందిన పర్లపెల్లి ఉదయ్ రాజ్ అనే వ్యక్తి మద్యం సేవించి బైక్ నడుపుతూ పోలీసులకు చిక్కాడు.న్యాయస్థానం తీర్పు:నిందితుడిని శుక్రవారం కుషాయిగూడ కోర్టులోని ఐదవ స్పెషల్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టారు. కేసును విచారించిన న్యాయాధికారి శ్రీనివాస్ రావు, నేరం రుజువు కావడంతో నిందితుడికి మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

## మక్తల్ 16.వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు శ్రీకారం

**- ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, పాల్గొన్న స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**



**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానసహనుమంతు, స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ప్రారంభించారు.
నగరాభివృద్ధి నిధులలో భాగంగా 15 లక్షల రూపాయల నిధులతో 900 మీటర్ల మేర మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను ప్రారంభించినట్లు స్థానిక కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. దీంతోపాటు దాదాపు కోటి రూపాయల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పనులు ప్రారంభించామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో త్వరలోనే 16వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపడతామని సూచించారు.కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, సరిత గోవిందరావు, రహీం పటేల్, వెంకటేశ్వర్లు, మహేష్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, నాయకులు అమర్ రెడ్డి, నీలప్ప, కట్టా సురేష్ గుప్తా, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్, నేతలు అన్వోద్దీన్, శంకర్ ,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది.

**- ప్రధాన కార్యదర్శి పిఈటి బి గోపాలం**



**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం.ఈనెల 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన , అస్మిత ఖే లో ఇండియా రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొనగా,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి 60 మంది బాలికలు పాల్గొనగా, అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్వ సైకిలింగ్ రైడర్స్ 15 మంది పాల్గొని, మంచి ప్రతిభ చాటి 16 సంవత్సరాల లోపు 10 కిలోమీటర్ల సైకిల్ పోటీలలో కే. మహేశ్వరి, 4 వ స్థానం, జి మౌనిక, ఐదవ స్థానం, ఖ. అర్చన 6వ స్థానం, డి. భవాని ఏడవ వస్తానం, టీ. సౌజన్య 9వ స్థానం, శ్రీ దుర్గా 10వ స్థానం, ఆర్. అశ్విని 11వ స్థానం, ఐదు కిలోమీటర్ల సైకిల్ పోటీలలో అఖిల ,లావణ్య ,పి. మీనాక్షి, సి. చందు, సి. సౌమ్య, ఎం. అవంతి. కె. వెన్నెల ,ఎం. అక్షయ , ప్రతిభ కనబరిచి మెడల్స్, ప్రశంసా పత్రాలు పొందినట్లు పాఠశాలహెచ్ఎం సునీత, ఫిజికల్ డైరెక్టర్ స్వరూప ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో నైపుణ్యతను ప్రదర్శించిన సైకిల్ రైడర్స్ ను అందుకు కృషి చేసిన పిడి స్వరూపను ఈ నెల 6న పాఠశాలలో గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి ఉప సర్పంచ్ అజయ్ వార్డు సభ్యుడు నర్సింలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, బి.గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, సమాజంలో గౌరవం సంపూర్ణ ఆరోగ్యం స్పోర్ట్స్ కోటాలో సర్టిఫికెట్స్ వలన ఉద్యోగాలు లభిస్తాయని, సర్పంచ్ హనుమంత్ రెడ్డి క్రీడాకారులకు క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో అయ్యన్న, ఉపాధ్యాయ బృందం, మధుసూదన్, మల్లేష్ ,మన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో పాల్వంచ 38వ డివిజన్ సమస్యల ప్రస్తావన



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** 06.03.2026 నాడు జరిగిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో పాల్వంచ 38వ డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలను డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ సమావేశంలో ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్,డిప్యూటీ మేయర్,కమిషనర్ సమస్యలను శ్రద్ధగా విని,వాటిపై త్వరితగతిన స్పందించి పరిష్కారం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ తెలియజేశారు.

## సీఈఐఆర్. పోర్టల్ ద్వారా దొరికిన ఫోన్ బాధితుడికి అందజేసిన మాగనూర్ ఎస్సై

**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్** నియోజకవర్గం.మాగనూర్ మండలం ఓబులాపూర్. గ్రామానికి చెందిన వడ్డె రాజు పోగొట్టుకున్న సెల్ ఫోన్ను సీఈఐఆర్.పోర్టల్ ద్వారా గుర్తించినట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. శుక్రవారం బాధితుడికి ఫోన్ను అందజేస్తూ, ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే ఈ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోన్ తిరిగి లభించడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఎమ్మెల్యే - ఎంపీ పై విరుచుకుపడ్డ - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీను వాసరావు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 7**

తిరువూరు ఎమ్మెల్యే కోలిక పూడి,పార్లమెంటు సభ్యులు కేశినేని పై విలుసుకుబడ్డ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు.ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎంపీ ఎమ్మెల్యేలపై విరుచుకుపడ్డ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపీ ఎమ్మెల్యేల వర్గ పోరు రాజకీయ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది ఎంపీ ఎమ్మెల్యేలు తిరువూరు నియోజకవర్గం లో అభివృద్ధి వినాసికులుగా తయారయ్యారు తయారు అయ్యారని విమర్శించారు.ఇసుక.మట్టి.రేషన్.లిక్కర్ వ్యాపారాలలో లావాదేవీలలో వచ్చిన తేడాల వలన నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధి చేయకుండా అడ్డుకుంటున్నారు మీ రాజకీయాల కొరకు సాక్షాత్తు సత్యం.ధర్మం.న్యాయం.బోధించిన శ్రీకృష్ణ పరమాత్ముని సహితం సైతం రాజకీయాలకు వాడుకుంటూ సిగ్గుచేటు నియోజకవర్గంలో సమస్యలు ఉన్నాయి వాటిని వదిలేసి మీ రాజకీయాల కోసం మహిళలను లాగుతున్నారు గంపలగూడెం మండలంలో కట్లేరు వంతెన పనులు ఇప్పటివరకు ప్రారంభించలేదు నిధులు వచ్చాయని చెప్పటం మాత్రం జరుగుతుంది వాస్తవానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయలేదు నిధులు మంజూరు అయితే కట్లేరు వాగు బ్రిడ్జి పనులు ఎప్పుడో ప్రారంభమయ్యాయి దానిని వెలుగులోకి రాకుండా ఎంపీ ఎమ్మెల్యే డ్రైవర్స్ పాలిటిక్స్ చేస్తూ ప్రజా ప్రతినిధులుగా తమరు ఎన్నుకున్న ప్రజలను మోసం చేస్తూ పబ్బం కడుక్కుంటున్నారని పల్లెపాటి శ్రీనివాసరావు మండిపడ్డారు.ఎంపీ ఎమ్మెల్యే పై ఘాటైన విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లిపాటి శ్రీనివాసరావు.

## తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.పోసి బాబును మర్యాదపూర్వకంగా కలిసిన - సామాజికవేత్త - - మెహర్ బాబా బృందం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 7**

తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన కె.పోసి బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించిన సామాజిక వేత,జర్నలిస్ట్ మెహర్ బాబా ఏ.వన్ ఛానల్ ప్రతినిధి సునీల్ ఎమ్మార్పీఎస్ నాయకులు మాదాస్ టైటాస్,సింగపోగు రాంబాబు

ఈ సందర్భంగా తిరువూరు డివిజన్లో ఉన్న కొన్ని ప్రధాన సమస్యలను రెవెన్యూ డివిజనల్ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మీకు పెర్మనెంట్గా మరో రెవెన్యూ డివిజనల్ అధికారి త్వరలోనే వస్తారు అని తెలిపిన అధికారి పోసి బాబు.



## మండల స్థాయి బాల మేళా 2.0 విజయవంతం




**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవి పెల్లి మండలం మండల స్థాయి బాలమీల పూర్తిస్థాయిలో విజయవంతమైందని ఎంఈఓ పి కృష్ణయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ స్థాయి బాల మెడలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు వివిధ నైపుణ్యాల ను సృజనాత్మకతను ప్రదర్శించారు. అనంతరం విజయతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, కాంప్లెక్స్ సెక్రటరీలు మరియు మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలి.

**- మత్స సహకార సంఘం నారాయణపేట జిల్లా డైరెక్టర్ పుంజనూర్ ఆంజనేయులు.**

**మన మహా త్రి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**



మక్తల్ నియోజకవర్గం మాగనూరు.మండలం.పెండింగ్ లో 986 మంది ఎక్స్ గ్రేషియో రూ.50 కోట్లు ఈ బడ్జెట్లో నే కేటాయించాలని.మార్చి 09 జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిరహర దీక్షలుమత్స్య పారిశ్రామిక సహకార సంఘం నారాయణపేట జిల్లా డైరెక్టర్ పుంజనూర్ ఆంజనేయులు మాగనూరు మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ

మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి 2026-27 బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని, గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో 986 మంది మత్స్యకారులు చనిపోయిన ఆ కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో నిధులను ఈ బడ్జెల్లో కేటాయించాలని ఈ నెల 09వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లలకు కలెక్టరెట్ల ముందు నిరాహార దీక్షలు చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మికసంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని మాట్లాడడం జరిగి ందిగత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇన్సూరెన్స్ తో పాటు మరో ఐదు లక్షల రూపాయలు ఎక్స్రేషియో చెల్లిస్తామని తేదీ 21 ఏప్రిల్ 2017 సంవత్సరం జీవో నెంబర్ 6 ను విడుదల చేసి చట్టం చేసి నారు, కానీ చనిపోయిన 986 మంది మత్స్యకార కుటుం బాలకు ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వక పోవడం చాలా బాధాకరం. మరొక విషాదకరమైన విషయం ఏమిటంటే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలంలోనే 2020సం॥ కరోనా సమయంలో రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు ఆ సమయంలో చనిపోయిన మత్స్యకారులకు ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించాల్సిన ప్రీమియం చెల్లిం చకపోవడం వల్ల ఆ సమయంలో చనిపోయిన మత్స్యకారులు ఎవ్వరికీ ఇన్సూరెన్స్ కంపెనీ వారు గ్రూప్ యాక్సిడెంట్ స్కీమ్ నష్టపరిహారం కూడా ఇవ్వలేదు.

ఆ కరోనా సమయంలో చనిపోయిన మత్స్యకారులు ఎవరికీ ఇన్సూరెన్స్ రాలేదు. ఇన్సూరెన్స్ రాకపోవడం వల్ల ఎక్స్ గ్రేషియో కూడా ఇవ్వమనే కండీషన్తో తీవ్ర నష్టంతో ఆ కుటుంబాలు చాలా ఇబ్బంది కదా పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.ఈ సంఘటనపై ఆనాటి ప్రభుత్వం ఎలాంటి విచారణ చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం. లిమత్స్యకారులంటే ప్రభుత్వాలకు పాలకులకు అధికారులకు ఎంత చిన్నచూపు ఈ ఘటనను బట్టి మాకు అర్థం అవుతుంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదు. ఫలితంగా ఈ వృత్తిని నమ్ముకున్న లక్షలాదిమంది మత్స్యకారులు ఆర్థికంగా ఎదగలేక పేదరికంలో అనేక ఇబ్బందులు గడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బడా పెట్టుబడుదారులకు సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు వారి ప్రయోజనాలను కాపాడుతున్నారు, మత్స్యకారులు ప్రాణాలను లెక్కచేయకుండా కోట్లాదిమంది ప్రజలకు మంచి పోషక ఆహారాన్ని దేశానికి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మత్స్యకారులకు బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయంగా రావాల్సిన వాటా దక్కటం లేదు.కనీసం ఈ ఏడాదైనా 2026 - 27 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో మత్స్య పరిశ్రమకు 5000 కోట్ల రూపాయలు కేటాయించడంతోపాటు పెండింగ్ ఎక్స్ గ్రేషియోకు చెల్లించాల్సిన 50 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని మత్స్యకారులకు న్యాయం చేయాలని దశలవారీగా ఆందోళనలు చేయాలని తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.జిల్లాలో మంత్రులు/ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని. గేట్ టు గేదర్ / రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని..మార్చి 17న హైదరాబాదు, ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో మత్స్యకారులు బారీగా పాల్గొని జయప్రదం చేయాలని మాట్లాడడం జరిగిం

# మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదగాలి.

**70వ. జన్మదినాన్ని పురస్కరించుకున్న పి ఈ టి.బి గోపాలం**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మార్చ్ 8 ,అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని, బి. గోపాలం70వ జన్మదిన నాన్ని పురస్కరించుకొని మహిళలను, బాలికలను ప్రోత్సహించడానికి ఈ నెల 8న ఆదివారం ఉదయం 9 గంటలకు ఓపెన్ టు ఆల్, తగ్ ఆఫ్ వార్ తాడు లాగు పోటీలు సాయి జ్యోతి ఉన్నత పాఠశాల సంఘం బండ రోడ్డు మక్తల్ లో ,నారాయణపేట జిల్లా తగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. ఈ పోటీలలో ఆసక్తిగల మహిళలు కానీ, బాలికలు గాని కలిసి పోటీలో పాల్గొనవచ్చును. పోటీలలో 2 జట్లు బరువు సమానంగా ఉండాలి. ప్రతి జట్టులో 8 మంది సభ్యులు ఉంటారు. పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి తో పాటు, బహుమతులు ఇవ్వబడును. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానిస్తాము. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఎవరైనా మహిళలు, బాలికలు కలిసి పాల్గొనవచ్చును. మధ్యాహ్న భోజన వసతి కలదు. ఈ తాడు లాగు పోటీలలో కళాశాల ,పాఠశాల నుండి ఎన్ని జట్లయినా పాల్గొన వచ్చును. ప్రతి జట్టులో 8 మంది సభ్యులు మాత్రమే ఉండాలి. ఈ పోటీలు చాలా ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయి. ఆటలు ఆడండి- ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే- మహాభాగ్యం.మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు. నిర్వాహకులు:- బి.గోపాలం, అధ్యక్షుడు నారాయణపేట జిల్లా తగ్గాఫ్ వార్ అసోసియేషన్ . బి. రూప పిడి, బి .దీప టీచర్ ,బి. శిల్ప వెటర్నరీ అసిస్టెంట్, బి. పుష్ప పి ఈ టి, నారాయణపేట జిల్లా తగ్ ఆఫ్ వార్ అసోసియేషన్, మక్తల్.

## గీతంలో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్ లాంఛనంగా ప్రారంభించిన మహీంద్రా సీనియర్ జీఎం అనిల్ కుమార్.






**సంగారెడ్డి, మార్చ్ 06,మన మహతి న్యూస్ :**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లో రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాబొరేటరీని జహీరాబాద్ లోని మహీంద్రా ౘ మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ ప్లాంటు అధిపతి, సీనియర్ జనరల్ మేనేజర్ (తయారీ) అనిల్ కుమార్ మహేంద్రకర్ శుక్రవారం ప్రారంభించారు.స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ల్యాబ్ భావనను మహేంద్రకర్ ప్రశంసించడమే గాక, పారిశ్రామిక అనువర్తనాలతో విద్యాభ్యాసాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నిపుణుల ఉపన్యాసాలు, ఆచరణాత్మక శిక్షణను అందించడానికి మహీంద్రా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను కూడా ఇక్కడకు పంపుతామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తమ పారిశ్రామిక ఉత్పత్తులను స్వయంగా పరిశీలించి, ఉత్పత్తి సంస్థను సందర్శించిన అనుభూతిని సొంతం చేసుకోవడానికి గీతం విద్యార్థులు తమ కర్మాగారాన్ని సందర్శించాలని ఆయన ఆహ్వాని ంచారు.గీతంతో అంకురించిన అనుబంధాన్ని మహేంద్రకర్ గుర్తుచేసుకుంటూ, తమ ప్లాంట్ లో ఫ్యాకల్టీ ఇంటర్న్షిప్ కోసం గీతం అధికారులు తమను సంప్రదించినప్పుడు, తొలుత ఒకింత విస్మయానికి గురయ్యామని చెప్పారు. రెండు బ్యాచులుగా గీతం అధ్యాపకులు తమ వద్ద శిక్షణ పొందారని, వారికి తమ పరిశ్రమపై లోతైన అవగాహన ఏర్పడడంతో పాటు, మెరుగైన విద్యా దృక్పథాలు వచ్చాయన్నారు. ఇది తమకు కూడా ఉపకరిస్తుందన్న విశ్వాసం వెలిబుచ్చారు.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, కోర్ ఇంజనీరింగ్ మాజీ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి సమక్షంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. అంతర్ విభాగ అధ్యయనం, ఆవిష్కరణ, పరిశోధనల కోసం ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు విద్యార్థులను ప్రోత్సహించారు.

మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం స్థాపించిన ఈ ప్రయోగశాల, రోబోటిక్ వ్యవస్థల రూపకల్పన, ప్రోగ్రామింగ్, నిర్వహణలో విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా రోబోటిక్స్, ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, స్మార్ట్ తయారీలో ఆచరణాత్మక అభ్యాసం, పరిశోధనలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. శ్రీనివాస్, రోబోటిక్స్-ఏఐ లాబొరేటరీ ప్రొఫెసర్ ఇన్ ఛార్జి డాక్టర్ ఎ.కిరణ్ కుమార్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సంయుక్తంగా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సాంకేతిక ఆధారిత విద్య, పరిశ్రమ సంబంధిత నైపుణ్య అభివృద్ధికి గీతం యొక్క నిబద్ధతలో సౌకర్యం మరో ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.



# నకిలీ పత్రాలతో భూమి ఆక్రమణ యత్నం -- తండ్రి, కుమారుడు అరెస్ట్

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, మార్చి 6:** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చీర్యాల గ్రామంలో నకిలీ పత్రాలు తయారు చేసి భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. కీసర ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం, చీర్యాల గ్రామం సర్వే నంబర్ 71లో ఉన్న ప్లాట్ నంబర్ 71కు సంబంధించి ఈ ఘటన జరిగింది.సికింద్రాబాద్‌లోని లోతుకుంట ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఇక్బాల్ చంద్ భాటియా (80) 1984 సెప్టెంబర్ 18న చెర్యాల గ్రామంలోని సర్వే నంబర్ 71లోని ప్లాట్ నంబర్ 71ను కొనుగోలు చేసి అప్పటి నుంచి శాంతి యుతంగా అనుభవిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరం డిసెంబర్ 16న సింగిరెడ్డి సంజీవ రెడ్డి మరియు అతని కుమారుడు సింగిరెడ్డి శశిధర్ రెడ్డి ఆ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి భాటియాను దుర్భాషలతో దూషించి బెదిరించినట్లు తెలిసింది.తరువాత డిసెంబర్ 17న మళ్లీ అక్కడికి వెళ్లి నిర్మాణంలో ఉన్న కంపౌండ్ గోడను ధ్వంసం చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి



దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు సందర్భంగా నిందితులు "త్రిశూల్ ఎంక్లేవ్ లేఅవుట్" పేరుతో గ్రామపంచాయతీ అనుమతి ఉందని చూపిస్తూ ఒక లేఅవుట్ పత్రాన్ని పోలీసులకు సమర్పించారు. అయితే విచారణలో ఆ లేఅవుట్ పత్రం పూర్తిగా నకిలీ, కల్పితమైనదిగా తేలింది. భూమిని ఆక్రమించేందుకు ఉద్దేశపూంర్వకంగా ఆ నకిలీ పత్రాలను తయారు చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలో మార్చి 5న సంజీవ రెడ్డి, శశిధర్ రెడ్డిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపంరిచినట్లు పోలీసులు వెల్లడించారు.ప్రజలకు పోలీసుల సూచనలుభూములు కొనుగోలు చేసే ముందు అసలు సేల్ డీడ్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని, సంబంధిత పత్రాలను న్యాయ నిపుణులతో పరిశీలించుకోవాలని పోలీసులు సూచించారు. అలాగే సర్వే నంబర్లు, లేఅవుట్ అనుమతులను సంబంధిత అధికారులతో ధృవీకరించుకోవాలని తెలిపారు. రెవెన్యూ రికార్డులు, పంచాయతీ లేదా మున్సిపల్ అనుమతులను పరిశీలించడంతో పాటు తక్కువ ధరకు భూములు విక్రయిస్తామని చెప్పినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నకిలీ పత్రాలతో భూములు విక్రయించేందుకు ప్రయత్నిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలపై సమావేశం



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయితీ పరిధిలోని ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశంలో కూలీల సమస్యలపై మండల కార్యదర్శి తేజావత్ వెంకన్న అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు వినోద మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీ రామ్ జీ పథకం వల్ల కూలీలకు కలిగే కూలీలకునష్టంవస్తుందని, ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు. సమావేశంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# విస్సన్నపేట మండలం పుట్రెల గ్రామంలో శ్రీ మారెమ్మ అమ్మవారి ని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ**
**విస్సన్నపేట న్యూస్,మార్చి.7**
తిరువూరు నియోజవర్గంలో పర్యటిస్తున్న పార్లమెంట్ సభ్యులు కేసులను శివనాథ్.


ఈ సందర్భంగా విస్సన్నపేటలో మామిడి ఎగుమతి షాపును ప్రారంభించి అనంతరం కుట్రేళ్ల మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు కేశినేని (చిన్ని )కు ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు.

ఈ సందర్భంగా మారెమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ కేశినేని చిన్ని. వేద ఆశీర్వచనాలు అందచేసిన అర్చకులు. పుట్రెల గ్రామంలో గ్రామ టిడిపి ధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, కార్యకర్తలతో మాట్లాడి గ్రామ సమస్యలు తెలుసుకున్న కేశినేని శివనాథ్ (చిన్ని గ్రామంలో మూడు పంచాయతీల్లో రెండు ఆరో ప్లాంట్ లు కావాలని కోరగా మంజూరు కు కృషి చేస్తానని



తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ).ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మీడియాతో మాట్లాడుతూ.ఎప్పటినుంచో మారెమ్మ అమ్మవారి దర్శనానికి రావాలని అనుకుంటున్నా.ఇప్పటికి అమ్మవారి దర్శన భాగ్యం లభించింది అన్నారు.ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికినందుకు కృతజ్ఞతలు తెలిపిన పార్లమెంట్ సభ్యులు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు తలెత్తే డ్రైనేజీ తదితర సమస్యలను ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చారు.అధికారులతో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటా.
ఆంధ్రా నుంచే కాకుండా తెలంగాణ నుంచి కూడా అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు.
అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు రానున్న కాలంలో సౌకర్యాల కల్పన దిశగా చర్యలు చేపడతాం అని తెలిపిన పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్.

# సివిల్స్‌లో మెరిసిన తెలంగాణ తేజాలు.. 51 మంది ఇంటర్వ్యూల్లో 20 మంది విజయం







యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్ సర్వీసెస్ 2025 తుది ఫలితాలు శుక్రవారం వెల్లడయ్యాయి. మొత్తంగా ఈ ఏడాది సివిల్స్‌లో 958 మంది ఎంపికైనట్లు యూపీఎస్సీ ప్రకటించింది. ఇక తాజా సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు మెరిశారు. ఇక తెలంగాణ నుంచి 20 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షలో సత్తా చాటినట్లు వెల్లడైంది. సివిల్ సర్వీసెస్ 2025 ఫైనల్ రిజల్ట్స్‌లో విజయం సాధించిన అభ్యర్థులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా శుభాకాంక్షలు చెప్పారు.
యూపీఎస్సీ నిర్వహించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సివిల్స్ పరీక్షలు రాసే పేద అభ్యర్థులకు అండగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద.. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో క్వాలిఫై అయి.. మెయిన్స్ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సాయం చేస్తోంది. ఇక గతేడాది ఈ పథకం కింద సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు ఎంపికైన 202 మంది అభ్యర్థులకు రూ. లక్ష ఆర్థిక సాయం ఇచ్చింది. వారిలో 51 మంది ఫైనల్ ఇంటర్వ్యూలకు సెలెక్ట్ కాగా.. తాజాగా 20 మంది ఎంపికయ్యారు. ఈ అభ్యర్థులకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నగదును అందజేసింది.తాజాగా విడుదలైన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో తెలంగాణ అభ్యర్థులు మెరిశారు. తెలంగాణ నుంచి ఏకంగా 20 మంది అభ్యర్థులు సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటారు. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి సివిల్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఇక సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు తెలంగాణ సర్కార్ ఆర్థికంగా సాయం చేస్తున్న సంగతి తెలిసిందే.
ఇక యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 2025 తుది ఫలితాల్లో జనరల్ కేటగిరీ నుంచి 317 మంది ఎంపికయ్యారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 104, ఓబీసీ 306, ఎస్సీ 158, ఎస్టీ 73 మంది రోజుల్లోగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని యూపీఎస్సీ స్పష్టం చేసింది.తెలుగు రాష్ట్రాల నుంచి యూపీఎస్సీ సివిల్స్ 2025కు ఎంపికైన వారు
జశ్వంత్ చంద్ర – 23వ ర్యాంకు
సృజన – 55వ ర్యాంకు
భానోత్ లక్ష్మీ రచన – 178వ ర్యాంకు
డీఎస్‌కే ప్రచేత్ – 193వ ర్యాంకు
ఎస్ వర్షిత్ రెడ్డి – 259వ ర్యాంకు
ఎం.పవన్‌కుమార్ రెడ్డి – 297వ ర్యాంకు
వెలిమినేటి విక్రమసింహారెడ్డి – 541వ ర్యాంకు
గుమ్మల శ్వేత – 573వ ర్యాంకు
పల్లి ప్రమోద్ విష్ణు – 640వ ర్యాంకు
గుమ్మల విజయసింహారెడ్డి – 682వ ర్యాంకు
పోతుపురెడ్డి భార్గవ్ – 738వ ర్యాంకు
పుడారి రాహుల్ – 748వ ర్యాంకు
కుమ్మరి శ్రవణ్‌కుమార్ – 768వ ర్యాంకు
అనిరుధ్ కత్తిమాని – 786వ ర్యాంకు
కోరపోతుల శ్రీకర్‌రాజు – 806వ ర్యాంకు
ఇస్లావత్ శ్రీరామ్ హర్ష – 823వ ర్యాంకు
కట్టా ప్రత్యూష – 908వ ర్యాంకు
గోగుల రాజశేఖర్ – 920వ ర్యాంకు
గుగులోతు జితేందర్ నాయక్ – 939వ ర్యాంకు

# కాన్షిరాం జయంతిని జయప్రదం చేయండి – బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పరాజ్

**స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిద్ధంగా ఉండండి**
**మన మహాతి ప్రతి నిధి: భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.7**
బహుజన్ సమాజ్ పార్టీ తిరువూరు నియోజకవర్గ కార్యవర్గ సమావేశం ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ గంగవరపు దేవా అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,.

ఈ ఈనెల 15.వ తేదీన కృష్ణాజిల్లా ఉయ్యూరులో బహుజన్ సమాజ్ పార్టీ సెంట్రల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్షిరామ్ 92.వ జయంతిని జయప్రదం చేసేందుకు తిరువూరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని కార్యవర్గ సభ్యులను కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సమాయత్తనం చేయాలని,ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని అందుకోసం బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టంగా నిర్మాణం చేయాలని కార్యవర్గ సభ్యులను కోరారు.



సెంట్రల్ జోన్ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి దొండపాటి శామ్యూల్ కుమార్ మాట్లాడుతూ.
రానున్న ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా తిరువూరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో అనేకమంది అభ్యర్థుల్ని గెలిపించడం ద్వారా బహుజన సమాజ్ పార్టీ ప్రతిష్టను ఇనుమడింపచేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు రాష్ట్ర కార్యదర్శి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ గంగవరపు దేవా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గంలో పంచాయితీ, ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో అనేక స్థానాల్లో బహుజన సమాజ్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి పుణ్యకోటి రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య కార్షు శ్రీ రామ్ ఆశయమైన రాజ్యాధికారాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.వి.రత్నం,మల్లాది అశోక్,జిల్లా నాయకులు ఎండ్ రాతి రవికుమార్,నియోజకవర్గ అధ్యక్షుడు ప్రత్తిపాటి మల్లయ్య, నియోజకవర్గ నాయకులు ప్రభాకర్,తేళ్లూరి అర్జున్ రావు, మెహర్ బాబా పాల్గొన్నారు.

# జాతీయ హ్యూమన్ రైట్స్ పౌండేషన్. చైర్మన్ బొడ్డపాటి దాస్ఆధ్వర్యంలో

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు**
**మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.**
**మన మహతి న్యూస్ జె పిపేట**

ఆంధ్రప్రదేశ్,కృష్ణ జిల్లా జగ్గయ్యపేటలో ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జాతీయ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బొడ్డపాటి దాస్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన మహిళా మూర్తులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా శాస్త్ర సాంకేతిక సామాజిక సాహిత్య రాజకీయ వ్యాపార విద్య వైద్య మొదలగునవి రంగాలలో రాణిస్తున్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే జిల్లా రాష్ట్ర జాతీయ ప్రపంచ స్థాయిలో రాణిస్తారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మోతే మండలం నామవరం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ,గాయకురాలు దైద అనిత హోప్ స్వచ్ఛంద సేవ సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా ఎన్నో సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించినందుల కు గాను వారి చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను అభినందిస్తూ ఈ అవార్డు ఫంక్షన్ కు ముఖ్య



అతిథులుగా విచ్చేసి న ప్రముఖ అడ్వకేట్స్ శోభా, కళాకారీని ఉషా రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీనివాస్ రెడ్డి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బొడ్డ పాటి దాస్ లు దైద అనిత కు "భారత స్త్రీ శక్తి అవార్డు 2026"ను ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సాహితి కళాకారులు మహిళలు నాగలక్ష్మి రుక్మిణి విజయలక్ష్మి విజయ అర్చన సుజాత పద్మ పాస్టర్ రామకృష్ణ సామాజిక కార్యకర్త డాక్టర్ దైద వెంకన్న పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.
సామాజిక కార్యకర్త దైద అనిత ఈ భారత్ స్త్రీ శక్తి 2026 పురస్కారం స్వీకరించిన సందర్భంగా పలువురు సాహితీ అభిమానులు సామాజిక కార్యకర్తలు శ్రేయోభిలాషులు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

మన మహాతి న్యూస్
శనివారం, మార్చి 07, 2026
manamahatinews.com

# అమాయకుల ప్రాణాలు తీస్తున్న అధికారుల నిర్లక్ష్యం – మరణ శాసనం రాస్తున్న అక్రమ నిర్మాణాలు

**హైదరాబాద్ :** జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం అమాయకులను పొట్టన పెట్టుకుంది. అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల దురాశ పొట్టకూటి కోసం పనిచేసే కూలీలకు మరణ శాసన రాస్తోంది. ప్రతి ఏడాది నగరంలో జరుగుతున్న భవన ప్రమాదాలే దీనికి నిలువెత్తు నిదర్శనం. టోలీచౌకీలో గురువారం చోటుచేసుకున్న ప్రమా దమూ అలాంటిదే. ఎలాంటి సెట్‌బ్యాక్ లేకుండా, రోడ్డుపైకి చొచ్చుకెళ్లి ఆరు అంతస్తులు, అలాగే పైన పెంట్‌హౌజ్ నిర్మాణం చేపట్టడంతో రోడ్డువైపున ఏర్పాటు చేసిన గోవాకర్రలు కుదుపునకు గురై, దానిపై నిలబడి పని చేస్తోన్న కూలీలు కిందపడి మరణించారు.ఇటీవల ప్రమాదం జరిగిన టోలిచౌకీ భవనం 340 చ.గజాల్లో నిర్మాణం చేపట్టారు. అక్కడ భవన నిర్మాణానికి జీహెచ్ఎంసీ కేవలం రెండంతస్తుల వరకు మాత్రమే అనుమతి ఇచ్చింది. ఆ స్థలంలో తీసుకున్న అనుమతుల కంటే మరో ఐదు అంతస్తులు ఎక్కువగా నిర్మించారు. ఈ నేపథ్యంలో గతేడాది నవంబర్‌లో జీహెచ్ఎంసీ నోటీసులు జారీ చేసింది. స్లాబుకు రూ.2-5 లక్షల మేర వసూలు చేస్తూ అధికారులే అక్రమ నిర్మాణాలకు రక్షణ కవచంలా నిలుస్తున్నారనే విమర్శలున్నాయి. మరి జోనల్ టాస్క్‌ఫోర్క్ ఎక్కడ : జీహెచ్ఎంసీ నుంచి సైబరాబాద్, మల్కాజిగిరి నగర పాలక సంస్థలు నూతనంగా ఏర్పడటంతో ప్రణాళిక విభాగంలో 10 మంది పని చేయాల్సిన చోట కేవలం ఇద్దరు, ముగ్గురు అధికారులు మాత్రమే పని చేస్తున్నారు. అందులోనే ఒక్కో అధికారి రెండు, మూడు సర్కిళ్లకు ఇన్‌ఛార్జిలుగా వ్యవహరిస్తున్నారు. దాంతో అక్రమ నిర్మాణాలపై నిఘా



కొరత ఏర్పడింది. భవనాల కూల్చివేతలు చేపట్టాల్సిన జోనల్ టాస్క్‌ఫోర్క్ వ్యవస్థ గురించి అధికారులు పూర్తిగా మర్చిపోయారు. జరిగిన ప్రమాదాల్లో మృతులు ఇలా 2023 అక్టోబర్ 30న కోకాపేటలో ఓ భవనంలో పని చేస్తోన్న కూలీ పదో అంతస్తు నుంచి పడి చనిపోయారు.మరో ఘటనలో సెప్టెంబరు 23న పహాడీషరీఫ్?లో భవన నిర్మాణంలోని స్లాబు కూలి ఇద్దరు కార్మికులు మరణించారు.2023 సెప్టెంబరు 6న కూకట్‌పల్లిలో మరో ఘటన చోటు చేసుకుంది. హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్టలో ఓ ఐదంతస్తుల భవనం పైన పిట్టగోడ నిర్మిస్తుండగా, ఐదు మంది కూలీలు కింద పడ్డారు. అందులో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు.2024 మార్చి 12న మొయినాబాద్ మండలం చిన్నమంగళారంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నాలుగంతస్తుల భవన నిర్మాణంలో పనిచేసే కూలీ కిందపడి మృతి చెందారు.2025 ఫిబ్రవరి 5వ తేదీన ఎల్బీనగర్? చౌరస్తాకు సమీపంలో మన్సూరాబాద్? చంద్రపురికాలనీలో నిబంధనలకు వ్యతిరేకంగా చేపట్టిన సెల్లారు తవ్వకం ద్వారా ముగ్గురి ప్రాణాలు పోయాయి. మట్టి దిబ్బలు మీద పడటంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు.2026 ఫిబ్రవరి 24న యూసుఫ్‌గూడ మధురానగర్‌లోని ఎస్ఆర్ ఆసుపత్రి సమీపంలో ఓ భవన నిర్మాణంలో పనిచేస్తోన్న కూలీ గోవా కర్రలను తొలగిస్తున్న క్రమంలో కిందపడి చనిపోయారు.ఇటీవల భవన నిర్మాణాల అనుమతుల మంజూరు నుంచి అక్రమ నిర్మాణాల నియంత్రణ వరకు ప్రతి దశలో నిర్లక్ష్యం, అవినీతి జరుగుతుందని ప్రచారం జరుగుతోంది. అనుమతుల కోసం దరఖాస్తు చేసిన ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని అసంతృప్తి వ్యక్తమవుతుంది. వీటి నియంత్రణపై కొత్త పాలకవర్గాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారునిబంధనలు తూచ్ : భవన నిర్మాణాల ఆన్?లైన్? అప్లికేషన్?లకు ప్రణాళిక విభాగం అధికారులు అన్ని పత్రాలను సమగ్రంగా పరిశీలించి సైటను తనిఖీ చేయాల్సి ఉంటుంది. నిర్మాణానికి సంబంధించి అన్ని సక్రమంగా ఉంటే 21 రోజుల్లోపే అనుమతులు ఇవ్వాలి ఉంటుంది. పలుచోట్ల అనుమతులు జాప్యం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. రాజకీయ పలుకుబడి, ముడుపులు చెల్లించిన వారికీ అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

## సింగరేణిలో ఎస్సీ ఉప వర్గీకరణ అమలులో నిర్లక్ష్యం




**రుద్రంపూర్, మార్చి 06 :** తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన షెడ్యూల్డ్ కులాల రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్స్ చట్టం--2025 (యాక్ట్ 15 ఆఫ్ 2025) ప్రకారం ఎస్సీ ఉప వర్గీకరణను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (సాజజా)లో పూర్తిస్థాయిలో అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కార్మిక వర్గాల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ 14న గెజిట్ ద్వారా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి ఉద్యోగాలు, పదోన్నతులు, విద్యా రంగాల్లో ఎస్సి వర్గాలను గ్రూప్--1, గ్రూప్-2, గ్రూప్--3లుగా విభజించి రిజర్వేషన్లను అమలు చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే సింగరేణిలో ఎగ్జిక్యూటివ్ కేటగిరీలో పదోన్నతుల విషయంలో ఈ విధానాన్ని పాక్షికంగా అమలు చేస్తున్నప్పటికీ, ముఖ్యంగా చీజెూ ఉద్యోగుల ప్రమోషన్లలో మాత్రం ఎస్సి ఉప వర్గీకరణను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.ప్రమోషన్లలో రిజర్వేషన్లు సరిపోతున్నాయా లేదా అన్నది లెక్కించేటప్పుడు మొత్తం 15 శాతం కలిపి కాకుండా, ప్రతి కేడర్‌లో ఉప వర్గాల వారీగా లెక్కించాలని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నప్పటికీ సింగరేణిలో ఆ విధానం అనుసరించడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ఉద్యోగుల పర్సనల్ ఫైళ్లు, సర్వీస్ రికార్డుల్లో ఎస్సి ఉప వర్గాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయకపోవడం కూడా చట్టం అమలులో మరో పెద్ద లోపంగా ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఈ అంశంపై సింగరేణి కాలరీస్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఉద్యోగుల సంక్షేమ సంఘాలు యాజమాన్యానికి పలుమార్లు వినతులు సమర్పించినట్లు సమాచారం.చట్టం అమల్లోకి వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తున్నప్పటికీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ అమలు చేయకపోవడం వల్ల చట్టం ద్వారా లబ్ధిపొందాల్సిన ఉప వర్గాలకు న్యాయం జరగడం లేదని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రమోషన్ విధానాలు, రోస్టర్ వ్యవస్థలను వెంటనే సవరించి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సింగరేణి యాజమాన్యం నుండి అధికారిక స్పందన రావాల్సి ఉంది.

# కాలినడకన పోలీసుల గస్తీ

**హైదరాబాద్ :** సామాన్యులకు మేమున్నామని ధైర్యమిస్తూ సైబరాబాద్ పోలీసులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో కాలినడకన గస్తీ (ఫుట్ ప్యాట్రోలింగ్) చేస్తూ ప్రజలతో మమేకమవుతూ, స్థానిక శాంతిభద్రతలను తెలుసుకుంటున్నారు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కార్యాచరణ అమలుకు పోలీసులు నడుం బిగించారు. జనసంచారం అధికంగా ఉండే ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్‌లు, నివాస కాలనీలు, చిన్న చిన్న వీధుల్లో ప్యాట్రోల్ కార్లు, బ్లూ కోల్ట్ సిబ్బంది తమ వాహనాలను నిలిపివేసి కాలినడకన పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.గస్తీ లక్ష్యం ఇదే.ప్రజల్లో భద్రతా భావనను పెంపొందించడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, అనుమానితులను తనిఖీ చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. దీనివల్ల రాత్రి వేళల్లో ప్రజల్లో ధైర్యం పెరగడమే కాకుండా, నేరస్థుల్లో భయం కలుగుతోంది. క్షేత్రస్థాయిలో స్థానికులతో నేరుగా సంభాషించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థ బలోపేతం అవుతుంది. నేర నియంత్రణకు సాధ్యపడుతుంది. ప్రయోజనాలు.బ్లూ కోట్స్ పెట్రోలింగ్ సిబ్బంది వాహనాలను పక్కన పెట్టి, మార్కెట్లు, బస్టాండ్‌లు, నివాస ప్రాంతాల్లో కాలినడకన పర్యటించడం, శాంతి భద్రతల సమస్యలు తెలుసుకోవడం నేరాల కట్టడి: వాహనాలు వెళ్లలేని సందుల్లో కూడా పోలీసులు తిరగడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పడే అవకాశం ప్రజలతో మమేకం: రాత్రి వేళల్లో పనిచేసే కార్మికులు, వ్యాపారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకునే అవకాశం అప్రమత్తత: అనుమానాస్పద కదలికలపై అప్రమత్తంగా ఉండాలని సూచనలు. వారి కదలికలపై డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అవగాహన కల్పించడం.5.యజూస్త్రవివరాల సేకరణ : రాత్రి వేళల్లో కారణం లేకుండా తిరిగే వారు, పాత నేరస్థుల వివరాల సేకరిస్తారు. నిర్మానుష్య ప్రాంతాలలో మద్యం సేవించే వారి కట్టడి, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఆస్కారం వాహన తనిఖీలు:




నంబర్ ప్లేట్ సరిగ్గా లేని, అనుమానాస్పదంగా ఉన్న వాహనాలు తనిఖీలు శారీరక చురుకుదనం: నిరంతరం నడవడం వల్ల పోలీసు సిబ్బందిలో శారీరక దారుఢ్యం పెరుగుతుంది.ప్రజల్లో విశ్వాసం: ప్రజల మధ్య ఉండటం వల్ల పోలీసులపై భరోసా భావం పెరుగుతుంది.ముందస్తు సమాచారం: స్థానికులతో స్నేహపూర్వకంగా ఉండడం వల్ల ఒక్కోసారి నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం తెలుసుకునే వీలుంది. క్షేత్రస్థాయిలోని పరిస్థితుల పరిశీలనవాహనాల్లో వెళ్లేటప్పుడు కేవలం పైపైన మాత్రమే చూడగలం, కానీ, నడిచినప్పుడు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను స్వయంగా గమనించే వీలుంది. తద్వారా ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరుగుతుంది. నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయడం, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం కోసం కాలినడక గస్తీని నిరంతరం కొనసాగిస్తాం.పి. సతీష్, ఇన్‌స్పెక్టర్, దుండిగల్ పోలీస్ స్టేషన్ వృత్తిపరమైన సంతృప్తికేవలం నేరగాళ్లను పట్టుకోవడమే కాకుండా, సామాన్య ప్రజలకు రక్షణగా నిలుస్తున్నామనే భావన సంతృప్తినిస్తుంది. ప్రజల మధ్య తిరగడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వారు వెంటనే సమాచారం ఇస్తున్నారు. ఇది నేరాల నివారణకు (ప్రివెంటివ్ పోలీసింగ్)కు ఉపకరిస్తుంది. నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు ప్రజలు చొరవగా మాట్లాడుతున్నారు. వారి సమస్యలు మా దృష్టికి తెస్తున్నారు.

# ఇంజినీరింగ్ కాలేజీల్లో కొత్త ట్యూషన్ ఫీజులు 33 కళాశాలల్లో రూ.లక్షకు పైనే

**హైదరాబాద్ :**తెలంగాణలో కొత్తగా ఇంజినీరింగ్‌లో చేరే విద్యార్థులకు ప్రభుత్వం ఓ తీపి కబురుచెప్పింది. రాష్ట్రంలో 33 ఇంజినీరింగ్ కళాశాలల్లో రూ.లక్షకు పైగా, రెండు కళాశాలలకు రూ.లక్షగా ఫీజును నిర్ణయించారు. దీనిలో భాగంగా మొత్తం 160 ఇంజినీరింగ్? కళాశాలకు కొత్త ట్యూషన్? ఫీజులను ప్రభుత్వం నిర్ధారించింది. దీనికి సంబంధించి విద్యాశాఖ గురువారం జీవో 6ను జారీ చేసింది. గత బ్లాక్? పీరియడ్?లో ఫీజు రూ.లక్ష దాటిన కాలేజీల సంఖ్య అప్పట్లో 7 కాగా, ఇప్పుడు 2కి తగ్గింది.వీటిలో సీబీఐటీకి ఫీజు రూ.1.83 లక్షలుగా నిర్ణయించారు. రూ.1.75 లక్షలతో వాసవి కాలేజీ రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) ఇప్పటివరకు 19 కళాశాలల్లో ఉన్న ట్యూషన్? ఫీజులను తగ్గించింది. దీనితో పాటు 70 కళాశాలలకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీనికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను జారీ చేసింది. కనీస ట్యూషన్? ఫీజు రూ.45,000 ఉండగా, 21 కాలేజీలకు ఆ ఫీజును ఖరారు చేశారు.ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అమలు : తాజాగా నిర్ణయించిన ఫీజులు ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26) నుంచే అమలులోనికి రానున్నాయి. మూడు సంవత్సరాల బ్లాక్ పీరియడ్ అంటే 2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాల్లో బీటెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఈ ఫీజులు వర్తిస్తాయి. ఈ విద్యార్థులు నాలుగు సంవత్సరాల పాటు ఇవే రుసుములను చెల్లించాల్సి ఉంటుంది.వెనక్కు ఇవ్వాల్సిందే : ఈసారి 19 కాలేజీలకు ఫీజు తగ్గించారు. అంటే గత విద్యా సంవత్సరం (2024-25) వరకు ఉన్న ఫీజులో టీఏఎఫ్ఆర్సీ కోత పెట్టింది. గత ఆగస్టులో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ సందర్భంగా విద్యార్థుల నుంచి పాత ఫీజులనే వసూలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఫీజులను నిర్ణయించిన తర్వాత ఒకవేళ తగ్గితే ఆ వ్యత్యాసాన్ని వెనక్కి చెల్లించాల్సి ఉంటుందని సాంకేతిక విద్యాశాఖ అప్పట్లో పేర్కొంది. ఈసారి 19 కాలేజీల్లో ఫీజు తగ్గడంతో అక్కడ సొంతంగా ఫీజు చెల్లించే వారికి ఆయా కాలేజీలు ఆ వ్యత్యాసం మొత్తాన్ని వెనక్కి ఇవ్వాల్సి ఉంటుంది.కేసులు పెట్టాలని ఆదేశం : గత ప్రభుత్వ



తీరులా కాకుండా వివిధ ఇంజినీరింగ్ కళాశాలలు వసూలు దందాను నియంత్రించాలని కొద్ది రోజుల క్రితం నిర్వహించిన ఓ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఫీజులు పెంచుకునేందుకు తెలంగాణ ప్రవేశాలు, రుసుములు నియంత్రణ కమిటీకి తప్పుడు పత్రాలు అందజేసిన ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యాలపై కేసులు పెట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని పలు ఇంజినీరింగ్ కాలేజీలు అధ్యాపకులకు ఎక్కువ మొత్తంలో వేతనాలు ఇచ్చినట్లు, నిర్వహణ పనులకు అధికంగా ఖర్చు చేసినట్లు టీఏఎఫ్ఆర్సీకి తప్పుడు లెక్కలు సమర్పించాయన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. విద్యను వ్యాపారం చేయొద్దని సీఎం అనేకసార్లు బహిరంగంగా సూచించారు. తమ ప్రభుత్వం పేద విద్యార్థులకు తప్పకుండా విద్యను అందించి గొప్ప పౌరులుగా తీర్చి

## క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు మూడు వారాల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు

**మంచిర్యాల :** జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు మూడు వారాల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇబ్రహీంపట్నం తరహాలోనే క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలని స్పష్టం చేసింది. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సి పల్ ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతు ంది.మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరి ంపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. ఇక సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనమే అన్న తరుణంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, మంత్రి వివేక్ ,ఎంపీ పోలీసుల సహకారంతో అడ్డుపడుతూ వచ్చారు.చివరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలులు పెట్టారు. అయితే ఇప్పటి వరకు పాలక వర్గం ఎన్నిక నిర్వహించకపోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు కోర్టుకు వెళ్లగా హైకోర్టు శుక్రవారం ఎన్నికల నిర్వహణకు తగు ఆదేశాలు జారీ చేసింది.




# జీహెచ్ఎంసీలో పన్నులు ఎగ్గొట్టిన వారి ఆస్తులు సీజ్‌కు రంగం సిద్ధం.. జాబితా రెడీ చేసిన అధికారులు

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఇటీవలె మూడు కార్పొరేషన్లుగా విడిపోయిన సంగతి తెలిసిందే. జీహెచ్ఎంసీతోపాటు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎన్‌సీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎన్‌సీ)గా ఏర్పాటు చేశారు. అయితే ఈ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో నగరవాసులకు అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు.. జీహెచ్ఎంసీ విభజన నేపథ్యంలో 3 కార్పొరేషన్లపై రుణ భారం పడకుండా రూ.4780 కోట్ల అప్పులను రాష్ట్ర ప్రభుత్వమే టేకోవర్ చేయనుంది. ఈ క్రమంలోనే జీహెచ్ఎంసీ పరిధిలో ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలు గత కొన్నేళ్లుగా భారీగా పేరుకుపోతుండటంతో.. ఖజానాకు ఆశించిన మేర వసూళ్లు రావడం లేదు.పాత జీహెచ్ఎంసీ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లకు అధికారులు ఏటా టార్గెట్ పెట్టుకుని మరీ వసూళ్లు చేస్తున్నా.. లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. దీంతో రూ.వందల కోట్ల బకాయిలు కొండల్లా పేరుకుపోయాయి. జీహెచ్ఎంసీకి డబ్బు తీసుకొచ్చే ప్రధాన ఆర్థిక వనరు అయిన ఆస్తి పన్ను రాక




పోవడంతో.. అది అభివృద్ధిపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే త్వరలోనే 2025-2026 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న వేళ.. వీలైనన్ని ఎక్కువ బకాయిలను వసూలు చేయడంపై అధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఏళ్లుగా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించకుండా భారీగా బకాయిలు పేరుకుపోయిన వారి జాబితాను రెడీ చేసి.. వారి ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు సిద్ధం అయ్యారు. సాధారణంగా వసూలు చేస్తున్న ఈ ఆస్తి పన్ను బకాయిల వసూళ్లతో ఈ ఆర్థిక ఏడాదిలో 3 కార్పొరేషన్లపై కలిపి ఇప్పటివరకు మొత్తంగా రూ.2 వేల కోట్లకు పైగా వసూలు అయ్యాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.3 వేల కోట్లు వసూలు చేయాలని అధికారులు పెట్టుకున్న లక్ష్యానికి ఇంకో రూ. 1000 కోట్లు మిగిలి ఉండగా.. ఆ మొత్తాన్ని మార్చి 31వ తేదీ లోపు వసూలు చేయాలని అధికారులు వ్యూహాలు సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే సంవత్సరాల తరబడి ఆస్తి పన్ను ఎగవేస్తూ.. రూ.కోట్లల్లో పేరుకుపోయిన బడా వ్యాపారులు, బడా సంస్థలపై ఉక్కుపాదం మోపేందుకు జీహెచ్ఎంసీ అధికారులు సిద్ధం అయ్యారు.ఎన్నో ఏళ్లుగా ప్రాపర్టీ హోటళ్లు, రియల్ ఎస్టేట్ బిజినెస్‌మెన్‌ల లిస్ట్ రెడీ చేశారు. ఇప్పటికే నగరంలో పలు ప్రాంతాల్లో ఆస్తి పన్ను అధికంగా ఉన్న ఆస్తులను సీజ్ చేస్తున్నారు. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ వంటి నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ కమర్షియల్ ప్రాపర్టీల ఓనర్లే ఈ ఎగవేతదారుల లిస్ట్‌లో టాప్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా కేవలం కమర్షియల్ ఆస్తుల నుంచే జీహెచ్ఎంసీకి దాదాపు రూ.1000 కోట్ల వరకు బకాయిలు పేరుకుపోయినట్లు తెలుస్తోంది.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన బాల్క సుమన్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ( ను చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్( శుక్రవారం కలిశారు. ఇటీవల క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన బాల్క సుమన్ తొలిసారి కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఎన్నికల్లో ఎంతో ధైర్యంగా , సమర్థవంతంగా పనిచేసి మెజారిటీ సభ్యులను గెలిపించు కున్నందుకు, కాంగ్రెస్ దౌర్జన్యాలను తిప్పికొట్టినందుకు బాల్కసుమన్‌ను అభినందించారు.మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతుంది. మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరింపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది.ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. ఇక సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక



లాంఛనమే అన్న తరుణంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, మంత్రి వివేక్ ,ఎంపీ పోలీసుల సహకారంతో అడ్డుపడుతూ వచ్చారు.చివరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనా యించి జైలులు పెట్టారు.సుమారు 16 రోజుల పాటు బెయిల్ దొరకకుండా అడ్డుపడ్డారు. రెండు రోజుల క్రితం జైలు నుంచి బయటకు వచ్చిన బాల్కసుమన్ నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.హైకోర్టు ఆదేశాలు .జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు మూడు వారాల్లో నిర్వహించాలని హైకోర్టు చేసింది. ఇబ్రహీం పట్నం తరహాలోనే క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలని స్పష్టం చేసింది.

## కొత్తగూడెం-గోరెంట్ల రహదారి పనులను వెంటనే చేపట్టాలి'

**తుంగతుర్తి, మార్చి 06 :** తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం-గోరెంట్ల రహదారి పనులను వెంటనే ప్రార ంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం కొత్తగూడెంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అర్ధనగ్న ప్రద ర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. గత ప్రభు త్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కొత్త గూడెం- గోరంట్ల రోడ్డు మంజూరు చేయించినా, ప్రస్తుత ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ఇప్పటికీ పనులు చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇతర రహదారులను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం, సర్పంచ్ మేడదుల రమేశ్, ఉప సర్పంచ్ మహేశ్, సింహాద్రి, కరుణాకర్, కేశవరెడ్డి, సత్యనారాయణ, పాపులు, సందీప్, ప్రవీణ్, సుధాకర్ పాల్గొన్నారు.



Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com